


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
జనవరి 25, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



## భారత్ సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా ఎదుగుతోంది: ప్రధాని మోదీ

**ప్రపంచంలో అత్యధిక యువత మన దేశంలోనే ఉందన్న ప్రధాని**

**యువతకు అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ఉద్దేశమన్న మోదీ**

**వివిధ దేశాలతో వాణిజ్య ఒప్పందాల ద్వారా విదేశాల్లోని భారత యువతకు అవకాశాలు లభిస్తాయని వెల్లడి**

భారతదేశం సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా ఎదుగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన దేశం మనదని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా 45 ప్రదేశాల్లో 18వ రోజ్‌గార్ మేళాను నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధాని మోదీ వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశం సంస్కరణల దిశగా ముందుకు సాగుతోందని, ఇందుకోసం వివిధ దేశాలతో వాణిజ్య, మొబిలిటీ రంగాల్లో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని తెలిపారు. తద్వారా భారతీయ యువతకు ప్రభుత్వం అనేక అవకాశాలను సృష్టిస్తోందని ఆయన అన్నారు. యువతకు ఉద్యోగం లక్ష్యంగా ప్రారంభమైన రోజ్‌గార్ మేళా కార్యక్రమం ఇప్పుడు ఒక సంస్థగా రూపాంతరం చెందిందని అన్నారు. రోజ్‌గార్ వేదికగా దేశంలోని లక్షలాది మంది ఉద్యోగాలు పొందారని ఆయన వెల్లడించారు. యువతకు సరైన, సమగ్ర అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అందుకు తమ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని చెప్పారు. వివిధ దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని, దీని ద్వారా దేశ, విదేశాల్లో ఉన్న భారతీయ యువతకు విస్తృత అవకాశాలు లభిస్తాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

## నా మిత్రుడు అనునిత్యం నగరి కోసం తపించేవారు: సీఎం చంద్రబాబు



**కుప్పం తరహాలో నగరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని సీఎం హామీ**

**2029 నాటికి నగరికి కృష్ణా జలాలు తీసుకువస్తానని వెల్లడి**

**స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా నగరిలో సీఎం చంద్రబాబు పర్యటన**

**రాష్ట్రవ్యాప్త సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టులకు శంకుస్థాపన**

**వలసలు నివారించేందుకు పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని స్పష్టీకరణ**

చిత్తూరు జిల్లా నగరి నియోజకవర్గాన్ని తన సొంత నియోజకవర్గమైన కుప్పం తరహాలో అభివృద్ధి చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. 2029 ఎన్నికల నాటికి నగరికి కృష్ణా జలాలను తీసుకొచ్చి సాగు, తాగునీటి కష్టాలు తీర్చే బాధ్యత తనదని ఆయన స్పష్టం చేశారు. స్థానిక యువత ఉపాధి కోసం వలసలు వెళ్లకుండా పరిశ్రమలను తీసుకొస్తామని భరోసా ఇచ్చారు. శనివారం నగరిలో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ అభివృద్ధిపై కీలక హామీలు ఇచ్చారు. నగరితో తనకున్న అనుబంధాన్ని ప్రస్తావిస్తూ, "నగరి తెలుగుదేశం పార్టీకి కంచుకోట. నా మిత్రుడు, దివంగత నేత గాలి ముద్దుకృష్ణమ నాయుడు ఈ ప్రాంత ప్రజల కోసం నిరంతరం తపించేవారు. గడిచిన ఐదేళ్లలో ఇక్కడ అభివృద్ధి ఆగిపోయింది. ఇప్పుడు మళ్లీ మంచి రోజులు మొదలయ్యాయి" అని వ్యాఖ్యానించారు. పేదల అభ్యున్నతి కోసం చేపట్టిన పీ4 (పేదరికంపై గెలుపు) కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకొచ్చిన మార్గదర్శులను కూడా సీఎం సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే గాలి భాను ప్రకాశ్ నాయుడు, ఎంపీ డి.ప్రసాదరావు తదితర నేతలు, అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. వ్యర్థాల సేకరణ కోసం రూపొందించిన 'స్వచ్ఛ రథాల'ను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ప్రజా వేదిక వద్ద ఏర్పాటు చేసిన మెప్మా, డ్వాక్రా మహిళల ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించి వారిని అభినందించారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలను కొనియాడుతూ పలువురిని సన్మానించారు. "స్వచ్ఛాంధ్ర అనేది కేవలం

(మిగతా 2వ పేజీలో)



## టీ-హబ్ స్టార్టప్ కేంద్రంగానే కొనసాగాలి

**ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయింపుపై సీఎం రేవంత్ ఆక్షేపణ**

**ఇంక్యుబేషన్, ఇన్నోవేషన్‌కు మాత్రమే టీ-హబ్ వినియోగం**

**అమెరికా పర్యటనలో నుంచే సీఎస్‌తో సమీక్ష**

**అద్దె భవనాల్లోని ఆఫీసులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్న ఆదేశం**

హైదరాబాద్, జనవరి 25: టీ-హబ్‌ను పూర్తిస్థాయిలో స్టార్టప్ కేంద్రంగానే కొనసాగించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. టీ-హబ్‌లో సబ్‌రిజిస్ట్రార్, వాణిజ్య పన్నుల శాఖ డివిజన్ కార్యాలయాలకు స్థలం కేటాయించాలన్న ప్రతిపాదనలపై ఆయన స్పష్టమైన అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న సీఎం శనివారం ఈ అంశంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో ఫోన్‌లో మాట్లాడారు. స్టార్టప్‌లకు ఇంక్యుబేషన్, ఇన్నోవేషన్‌కు ఉత్సాహం కల్పించే లక్ష్యంతో ఏర్పాటైన టీ-హబ్‌లో ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు ఎలాంటి స్థల కేటాయింపులు ఉండకూడదని

(మిగతా 2వ పేజీలో)

## సింగరేణిపై విషపురాతలు.. ఎవరి కోసం?: భట్టి విక్రమార్క

**ఎవరికి లబ్ది చేకూర్చడానికో ప్రజలకు తెలియాలన్న ఉపముఖ్యమంత్రి**

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటనను స్వాగతిస్తున్నట్లు వెల్లడి**

**రాబందుల నుంచి సింగరేణి ఆస్తులను కాపాడతానని ప్రకటన**



సింగరేణి ఆస్తులను కొంతమందికి కట్టబెట్టే ప్లాన్ తో, కార్మికుల ఆత్మస్థైర్యం దెబ్బతినేలా విషపు రాతలు రాస్తున్నారంటూ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషపు రాతల వల్ల రాష్ట్రానికి, సింగరేణికి నష్టం వాటిల్లుతోందని ఆరోపించారు. ఈ మేరకు ఈరోజు ఉదయం ప్రజాభవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడారు. సింగరేణిపై అసత్య ప్రచారాల వెనక కుట్ర దాగి ఉందని, సింగరేణి ఆస్తులు కాజేసే ప్లాన్ ఉందని ఆరోపించారు. టెండర్లపై అపోహలు సృష్టించేందుకు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఎవరి ప్రయోజనాల కోసం తప్పుడు రాతలు రాస్తున్నారో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. రాబందుల నుంచి సింగరేణి ఆస్తులను కాపాడతానని ఆయన చెప్పారు. నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల వ్యవహారంపై బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే హరీశ్ రావు లేఖ

(మిగతా 2వ పేజీలో)



## నాంపల్లి ఫర్నిచర్ దుకాణంలో భారీ అగ్ని ప్రమాదం

**గ్రౌండ్‌ఫ్లోర్ నుంచి నాలుగో అంతస్తుకు వ్యాపించిన మంటలు**

**రోబో ఫైర్ మిషన్ ద్వారా మంటలు ఆర్పుతున్న సిబ్బంది**

**ఎనిమిది ఫైరింజన్లతో మంటలను ఆర్పుతున్న సిబ్బంది**

నాంపల్లిలోని ఓ ఫర్నీచర్ దుకాణంలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. బచ్చా క్యాజిల్ ఫర్నీచర్ దుకాణంలో మంటలు చెలరేగి నాలుగో అంతస్తు వరకు వ్యాపించాయి. ప్రమాదం మొదట గ్రౌండ్ ఫ్లోర్‌లో సంభవించి, ఆపై నాలుగు అంతస్తులకు విస్తరించింది. రోబో ఫైర్ మిషన్ ద్వారా అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఘటనా స్థలానికి భారీ క్రేన్లు చేరుకున్నాయి. భవనం లోపల ఇద్దరు చిన్నారులు, నలుగురు పెద్దలు చిక్కుకున్నట్లు సిబ్బంది గుర్తించారు. స్కైలాడర్ ద్వారా నాలుగో అంతస్తు అద్దాలను పగులగొట్టి వారిని రక్షించేందుకు ప్రయత్నాలు (మిగతా 2వ పేజీలో)

## ఫోన్ ట్యాపింగ్‌పై దేవాలయంలో ప్రమాణానికి కేసీఆర్, కేటీఆర్ సిద్ధమేనా?

**ధైర్యం ఉందా అని సవాల్ విసిరిన బండి సంజయ్**

**సిట్‌ను ప్రభావితం చేస్తే విశ్వసనీయత కోల్పోతుందని హెచ్చరిక**

# తాజ్ పూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన సీఐ చంద్రబాబు

**విద్యార్థుల జీవితాల్లో క్రీడలు ఒక భాగం కావాలి-- సీఐ చంద్రబాబు**

**రాజకీయాలకు అతీతంగా క్రీడాకారులను ప్రోత్సహించేందుకే క్రీడల నిర్వహణ: డాక్టర్ ర్యాకల శ్రీనివాస్**

**గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహిస్తూ యువతను సరైన మార్గంలో నడిపిస్తాం: తాజ్ పూర్ సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్**







యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో తాజ్ పూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ని ఘనంగా నిర్వహించారు, ఈ క్రీడల ప్రారంభోత్సవానికి సీఐ చంద్రబాబు హాజరై క్రీడలను ప్రారంభించారు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల జీవితాల్లో క్రీడలు ఒక భాగం కావాలన్నారు. చదువు ఎంత ముఖ్యమో క్రీడలకు అంతే ప్రాధాన్యత ఇవ్వాలని గెలుపోటములు సహజమని ఆటలాడే సమయంలో పొందే అనుభూతి మరువలేమన్నారు విద్యార్థులు, యువత క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని తెలిపారు

**యువత విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలపై దృష్టి సారించాలి-- డాక్టర్ ర్యాకల శ్రీనివాస్**

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇస్తాయని. యువత క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు, ఆర్ ఎస్ కే ఫౌండేషన్ అధినేత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ అన్నారు యువతని ప్రోత్సహించేందుకే క్రీడలు నిర్వహిస్తున్నామని తెలిపారు. యువతలో స్నేహభావాన్ని పెంపొందిస్తూ ఐక్యతను ఏర్పాటు చేయడం కోసం క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు

**గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహిస్తూ యువతను సరైన మార్గంలో నడిపిస్తాం: తాజ్ పూర్ సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్**

గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహిస్తూ యువతను సరైన మార్గంలో నడిపిస్తామని తెలిపారు రాజకీయ కారణాలతో ప్రతిభ కలిగిన యువత కతెలిపారు. రాజకీయ కారణాలతో ప్రతిభ ఉన్న క్రీడాకారులు క్రీడల్లో పాల్గొనేందుకు అవకాశం లభించడం లేదన్నారు. అందుకే రాజకీయాలకు అతీతంగా క్రీడలను ప్రోత్సహించేందుకు క్రీడలు నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు, గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు





## ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం ప్రారంభించిన మండల వైద్య అధికారి డా.యామిని శృతి

**గ్రామ ప్రజలకు ఆరోగ్య సేవలు అందాలని సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మండలం తాజ్ పూర్ లో గ్రామ ప్రజల ఆరోగ్య సేవలు అందాలని ఒక ఆరోగ్య కేంద్రం ఉండాలన్న ఆలోచన తో మన గ్రామ సామాజిక వేత్త, డా,ర్యాకల శ్రీనివాస్ జిల్లా వైద్యాధికారులను సంప్రదించి, వారి స్వంత ఖర్చులతో –ఆయుష్మాన్ ఆరోగ్య మందిరము –పేరిట ఒక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. అట్టి ఆరోగ్య కేంద్రం మన గ్రామపంచాయతి ఆవరణలోని పాత గ్రామ పంచాయతీ భవనం ఖాళీగా నిరూపయోగంగా ఉండడం తో ఆరోగ్య కేంద్రానికి అవసరమయ్యే విధంగా మరమ్మతులు చేయించి ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి ఆరోగ్య కేంద్రాన్ని భువనగిరి మండల వైద్యాధికారిని డా,, యామిని శ్రుతి ముఖ్య అతిథి గా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల సౌకర్యార్థం బొల్లెపల్లి వైద్య బృందం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు 'ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు పాల్గొని వారి వారి ఆరోగ్య సమస్య లకు గాను పరీక్షలు చేయించుకుని అవసరమైన మందులను తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష–శ్రీనివాస్,ఉపసర్పంచ్, గ్రామపంచాయతి పాలకవర్గం, సిబ్బంది,గ్రామ పెద్దలు, యువత, అంగన్వాడీ, ఆశ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# చదువుకు దూరంగా ఉన్న చిన్నారులను అక్షరాల వైపు నడిపించేలా ప్రతిజ్ఞ చేద్దాం!

**చీకటిని తరిమే వెలుగు దీపం విద్య అని గుర్తుతెచ్చుకుందాం.!**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : ప్రపంచ చరిత్రను గమనిస్తే విప్లవాలు. కత్తులతోనూ, తుపాకులతోనూ మాత్రమే రాలేదు. అక్షరం ముక్క రాణి సామాన్యుడి చేతికి పుస్తకం అందినప్పుడు మాత్రమే సమాజం మలుపు తిరిగింది. అందుకే విద్య అనేది కేవలం ఒక తరగతి గదికో లేదా, సర్టిఫికెట్ కో పరిమితమైనది కాదు. అది ఒక మానవ హక్కు ఒక సామాజిక బాధ్యత. ఉజ్వల భవిష్యత్తుకు ఏకైక మార్గం ఈ సత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పడానికే ప్రత్యేక జనవరి 24 న అంతర్జాతీయ విద్య దినోత్సవాన్ని మనం జరుపుకుంటాం

**ప్రపంచంలో పేదరికం. ఆకలి. అశాంతి వంటి సమస్యలన్నిటికీ మూల కారణం అజ్ఞానం!**

ఈ అజ్ఞానాన్ని తొలగించే ఏకైక వెలుగు విద్య. నెల్సన్ మండేలా అన్నట్లుగా ప్రపంచాన్ని మార్చడానికి మన దగ్గర ఉన్న అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య, ఒక వ్యక్తి విద్యావంతుడైతే అది కేవలం ఆ వ్యక్తి అభివృద్ధి మాత్రమే కాదు, ఆ కుటుంబం, ఆ గ్రామం, చివరికి ఒక దేశమే ప్రగతి పథంలో పయనిస్తుందని అన్నారు విద్య శాంతికి మూలాధారం నేటి ప్రపంచం యుద్ధాలు అసహనంతో కొట్టుమిట్టాడుతుంది ఇలాంటి సమయంలో విద్య కేవలం జీవనోపాధిని ఇచ్చేదిగా మాత్రమే కాకుండా. మనుషులను కలిపి వంతెనగ మారాలి. విజ్ఞతతో కూడిన విద్య మనిషికి విచక్షణ జ్ఞానాన్ని ఇస్తుంది. ఎదుటివారి అభిప్రాయాలను గౌరవించడం. అహింసను పాటించడం ప్రకృతిని ప్రేమించడం నేర్పిస్తుంది. ఎక్కడైతే నాణ్యమైన విద్య అందుబాటులో ఉంటుందో అక్కడ హింసకుతా ఉండదు. అందుకే ఐక్యరాజ్యసమితి దినోత్సవాన్ని శాంతి, అభివృద్ధి కోసం విద్యను ఒక సాధనంగా గుర్తించింది

**మన ముందున్న సవాళ్లు**

మనం 21వ శతాబ్దంలో ఉన్నామని గర్వంగా చెప్పుకుంటున్న. నేటికీ ప్రపంచవ్యాప్తంగా సుమారు 24. 4 కోట్ల మంది పిల్లలు పాఠశాలకు దూరంగా ఉన్నారని గణాంకాలు చెబుతున్నాయి. అలాగే లక్షలాది మందికి కనీస చదవడం రాయడం వంటి నైపుణ్యాలు అందడం లేదు. ఈ అంతరాన్ని తగ్గించి. ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది. నేటికీ ప్రపంచవ్యాప్తంగా కోట్ల మంది పిల్లలు బడి మొఖం చూడడం లేదు. ఆర్థిక ఇబ్బందులు. యుద్ధ వాతావరణం. వివక్ష వంటి కారణాలవల్ల అక్షరం వారికి అందని ద్రాక్షగా మారింది

**అందరిని చదువు వైపుగా నడిపిద్దాం.!**

మహోత్తరమైన చదువును ప్రతి ఒక్కరికి అందించేలా. జనాన్ని జాగృతం చేసి ఆ విద్యపై నారి సాధించి ప్రగతి సాధనకు పునరంకితం అవ్వాలి. మన చుట్టుపక్కల ఉన్న ఏ ఒక్క చిన్నారి కూడా చదువుకు దూరం కాకుండా చూడటం మనకు కనీస కర్తవ్యం. ఈ అంతర్జాతీయ విద్య దినోత్సవం రోజున మనం చదువుకోవడమే కాకుండా. చదువుకు దూరంగా ఉన్న ఒక మరో చిన్నారిని అక్షరాల వైపు నడిపించేలా ప్రతిజ్ఞ చేద్దాం. చీకటిని తరిమే వెలుగు దీపం విద్య అని గుర్తు తెచ్చుకుందాం.! మీ ఇంట్లో పని చేసే వారి పిల్లలను బడికి పంపించేలా ప్రోత్సహించండి. స్తోమత ఉంటే ఒక పేద విద్యార్థి చదువుకు ఆర్థికంగా సహాయం చేయండి. విద్య ప్రాముఖ్యతను నలుగురికి వివరించండి

**- స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్**

## ఉజ్వలమైన రేపటి కోసం బాలికలను శక్తివంతం చేయాలి!

**ఆడపిల్లల పట్ల సమాజంలో ఉన్న వివక్షతను తొలగించాలి.!**

**ఒక్క అమ్మాయి చదువుకుంటే ఆ కుటుంబం మొత్తం వెలుగులోకి వస్తుంది--తాజ్ పూర్ సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా తాజ్ పూర్ గ్రామ సర్పంచ్, భువనగిరి మండల సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ర్యాకల సంతోష– శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో బాలికల సంరక్షణ. హక్కులు. ఆరోగ్యం. విద్య. సామాజిక ఎదుగుదలకు మొదలైన అంశాలపై ఈ బాలిక దినోత్సవం రోజున అవగాహన కల్పించాలని అన్నారు. భారతదేశంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న విద్యా, పోషకాహారం ,బాల్య వివాహాలు, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, గౌరవం వంటి సమస్యలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఆడపిల్లల పట్ల సమాజంలో ఉన్న వివక్షతను తొలగించి వారికి సమాన హక్కులు కల్పించడమే ప్రధాన ఉద్దేశం అని అన్నారు. ఒక అమ్మాయి చదువుకుంటే ఆ కుటుంబం మొత్తం వెలుగులోకి వస్తుంది. నేడు క్రీడలు. అంతరిక్షం. రాజకీయం ఇలా ప్రతి రంగంలోనూ అమ్మాయిలు తమ ప్రతిభను చాటుకుంటున్నారు మనమందరం కలిసి భేటీ బచావో బేటి పడావో అనే నినాదాన్ని నిజం చేద్దాం ఆడపిల్లలకు రక్షణ మరియు నాణ్యమైన విద్యను అందించి వారిని గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దుదాం వారి ఉద్యోలమైన రేపటి కోసం బాలికలను శక్తివంతం చేయాలి అని అన్నారు

# భారత్, ఇరాన్ బంధంపై ఖమేనీ ప్రతినిధి కీలక వ్యాఖ్యలు

**ఇరుదేశాల మధ్య బంధం వందల ఏళ్ల నాటిదన్న అబ్దుల్ మాజిద్**

**ఇరాన్, భారత్ మధ్య సంబంధాలు, సహకారం ఉండాలని ఖమేనీ కోరుకుంటున్నారని వ్యాఖ్య**

**తాము కూడా గణితం, ఖగోళశాస్త్రం, వైద్య విద్యను చదువుతున్నామని వెల్లడి**



భారతదేశం, ఇరాన్‌ల సంబంధాలపై ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ ప్రతినిధి అబ్దుల్ మాజిద్ హకీమ్ ఇలాహీ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశానికి చెందిన ఒక వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, ఇరుదేశాల మధ్య బంధం వందల ఏళ్ల నాటిదని అన్నారు. భారత్ భాగస్వామిగా ఉన్న చాబహార్ పోర్టు పురోగతిపై ఆయన పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. ఇరాన్, భారత్ మధ్య మంచి సంబంధాలు, సహకారం ఉండాలని ఇరాన్ సుప్రీం లీడర్ కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. ఇతర దేశాల ఆంక్షల వల్ల భారత్ ఎప్పుడూ ప్రభావితం కాలేదని పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య సంబంధాలు మూడువేల ఏళ్ల నాటివని గుర్తు చేశారు. ఆ సమయంలో భారతదేశానికి చెందిన తాత్విక పుస్తకాలు ఉపయోగించేవాళ్లమని అన్నారు. ప్రస్తుతం తమ విశ్వవిద్యాలయాల్లో కూడా గణితం, ఖగోళశాస్త్రం, వైద్య విద్యను చదువుతున్నామని అన్నారు. కొన్ని అంతర్జాతీయ సంస్థలు ఇరాన్‌పై ఆంక్షలు విధించడంతో పాటు అణు కేంద్రాలపై నిఘా పెట్టి ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నాయని ఆరోపించారు. ఇదిలా ఉండగా, ఇరాన్‌లో ఇటీవల నిరసనలను విమర్శిస్తూ ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల మండలి అత్యవసర సమావేశంలో ప్రవేశపెట్టిన తీర్మానానికి భారత్ వ్యతిరేకంగా ఓటు వేసింది. దీనిపై భారత్‌లోని ఇరాన్ రాయబారి మహ్మద్ ఫథాలి స్పందిస్తూ, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ... ఇద్దరు మావోలు అరెస్ట్

**దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ మెంబర్ సాల్మన్, ఆయన భార్య అరెస్ట్**

**అచ్చంపేటకు వచ్చిన మావోయిస్టు దంపతులు అరెస్ట్ చేసిన నాగర్ కర్నూలు పోలీసులు**

ఇప్పటికే వరుస ఎన్ కౌంటర్లు, లొంగుబాట్లతో భారీగా దెబ్బతిన్న మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ మెంబర్, మిలిటరీ ఇన్ స్ట్రక్టర్ మీసాల సాల్మన్ అలియాస్ సంతోశ్ నాగరాజు, డీవీసీఎం అయిన ఆయన భార్యను నాగర్ కర్నూలు పోలీసులు అరెస్ట్ చేశారు. అచ్చంపేటకు వచ్చిన వీరు... మావోయిస్టు ఫ్రంట్ సంస్థల నేతల సాయంతో మావోయిస్టు కార్యకలాపాలను తిరిగి పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు అరెస్ట్ చేశారు. వీరితో పాటు మహబూబ్ నగర్, నల్లమల ప్రాంతాల్లో మావోయిస్టులకు సహకరిస్తూ, వారికి ఆశ్రయం కల్పిస్తున్న మరో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో సివిల్ లిబర్టీస్ కమిటీ జాయింట్ సెక్రటరీ జక్క బాలయ్య, తెలంగాణ ప్రజాఫ్రంట్ కో–కన్వీనర్ ఎడ్ల అంబయ్య, మంశెట్టి యాదయ్య ఉన్నారు. ఎర్టిగా కారులో మన్ననూరు నుంచి అచ్చంపేటకు వెళుతున్న సమయంలో వీరిని అరెస్ట్ చేసినట్టు పోలీసులు తెలిపారు.



## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 24

రాయికల్ పట్టణంలో విలేఖరులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని, అట్టి స్థలంలో ఇండ్లు మంజూరు చేయాలని, ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కు స్థలం కేటాయించాలని కోరుతు రాయికల్ ప్రెస్ క్లబ్ (జె ఎ సి)సభ్యులు కార్యవర్గం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి వడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు. రాయికల్ పట్టణం లోని డబుల్ బెడ్ రూమ్ దగ్గర ఖాళీగా ఉన్న దాదాపు రెండు ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి ఖాళీగా ఉంది. అట్టి భూమిలో అనేక సంవత్సరాల నుండి జర్నలిస్టులు ఇండ్ల స్థలాల కోసం కోరుతున్నప్పటికీ స్పందన లేదు. అనేక మంది జర్నలిస్టులు స్వంత ఇల్లు లేక అద్దె ఇండ్ల లో కాలం వెల్లదీస్తున్నారని, తమరు స్పందించి ఖాళీగా ఉన్న అట్టి స్థలాన్ని కేటాయించ గలరని, ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కొరకు తహసిల్దార్ కార్యాలయం రోడ్ లో ఉన్న బస్టాండ్ వద్ద ఖాళీగా ఉన్న స్థలాన్ని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ జే ఏ సి అధ్యక్షులు చింతకుంట సాయికుమార్, ప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్య, కోశాధికారి కడకుంట్ల జగదీశ్వర్, ఉపాధ్యక్షులు సింగని శ్యామ్ సుందర్, యాచామనేని కిరణ్ బాబు, సహా కార్యదర్శి తిరుమల శంకర్, గౌరవ అధ్యక్షులు సయ్యద్ రసూల్, కార్యవర్గ సభ్యులు జితేందర్, మాజీ అధ్యక్షులు వాసరి రవి, మాజీ కోశాధికారి మచ్చ శేఖర్, సభ్యులు అందె రంజిత్, తీగుల్ల గోపి, గన్నవరం గంగాధర్, ఓరగంటి భీమ్ రాజ్ అనుపురం లింబద్రి, ఎండి ఇర్ఫాన్, గట్టుపల్లి నరేష్, గంట్యాల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



## పుట్టగొడుగుల పెంపక కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ అధికారి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 24జగిత్యాల జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ రాయికల్ లోని రైతు కుర్మ ప్రభాకర్ యొక్క పుట్టగొడుగుల పెంపక కేంద్రాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన అధికారి మాట్లాడుతూ పుట్టగొడుగుల లో విటమిన్-బి, కాపర్, పొటాషియం, జింక్ వంటి ఖనిజాల తో పాటు ఆంటీ ఆక్సిడంట్స్ ఉండటం వల్ల గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుందని, కాన్సర్ ని, షుగర్ ని నిరోధిస్తుందని తెలిపారు. ఎంఐడిహెచ్ పథకం లో భాగంగా పుట్టగొడుగుల పెంపకంపై ఒక యూనిట్ కు రూ. 1,00,000/- సబ్సిడీ అందజేస్తున్నట్లు తెలిపారు. ఒక రైతుకు గరిష్టంగా 5 యూనిట్లు అనగా రూ. 5,00,000/- సబ్సిడీ అందజేయడం జరిగింటుందని తెలిపారు. ఈ సందర్భంగా రైతు ప్రభాకర్ 100 బ్యాగ్ లలో మిల్కీ రకపు పుట్టగొడుగుల పెంపకం చేపట్టానని, 1 కేజీ విత్తనం నుండి 12 కేజీల పుట్టగొడుగులను ఉత్పత్తి చేస్తున్నాని, ఒక కేజీ రూ. 300-400/- లకు మార్కెట్లో విక్రయిస్తున్నాని, 45 రోజుల్లో పంట చేతికొస్తుందని తెలపడం జరిగింది. ఆసక్తి గల రైతులు ఉద్యాన అధికారులకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా జిల్లా ఉద్యాన అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యాంప్రసాద్, నియోజకవర్గ ఉద్యాన అధికారి కందుకూరి స్వాతి, మైక్రో ఇరిగేషన్ ఇంజనీరు సాయి, ఉద్యాన విస్తరణ అధికారి రాజేష్, రైతులు పాల్గొన్నారు.

## నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ (భారత ప్రభుత్వ సంస్థ) ఆధ్వర్యంలో మహిళలకు బ్యూటిషన్ ఉచిత శిక్షణ

### శ్రీయాస్ బ్యూటీ అకాడమీ బోయిన్‌పల్లిలో ప్రారంభం



శంకర్?పల్లి: జనవరి 24:వార్త మిర్రర్: భారత ప్రభుత్వానికి చెందిన నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో శ్రీయాస్ బ్యూటీ అకాడమీ బోయిన్?పల్లిలో ఉచిత బేసిక్ బ్యూటీషియన్ కోర్సులు నిర్వహిస్తున్నట్లు అకాడమీ సీఈవో శ్రీలత శ్రావణ్ కుమార్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్స్ ద్వారా మొత్తం 25 మంది మహిళలకు ఉచిత శిక్షణ అందించబడుతుందని, కోర్సు వ్యవధి ఒక నెల కాగా, శిక్షణ పూర్తయిన అనంతరం అభ్యర్థులకు ప్రభుత్వ ధ్రువీకరణ పత్రం అందజేస్తారని తెలియజేశారు. 18 నుండి 45 సంవత్సరాల వయస్సు గల వారు దరఖాస్తుకు అర్హులన్నారు. కనీస విద్యార్హత పదవ తరగతి ఉత్తీర్ణత అవసరం అన్నారు. దరఖాస్తు సమయంలో రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, ఆధార్ కార్డు జిరాక్స్ తప్పనిసరిగా సమర్పించాలని కోరారు. ఈ కోర్సు కోసం రెండు బ్యాచ్ లు నిర్వహించబడుతున్నాయని చెప్పారు. మొదటి బ్యాచ్ ఫిబ్రవరి 9న, రెండవ బ్యాచ్ ఫిబ్రవరి 18న ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. సీట్లు పరిమితంగా ఉన్నందున అర్హులైన మహిళలు త్వరగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 9989610703 నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించవచ్చని పేర్కొన్నారు.



## శిల్పారామం లో చత్తీస్గర్ద్ గాంధీ శిల్ప బజార్ హ్యాండీక్రాఫ్ట్స్ మేళా....

మాదాపూర్ వార్త మిర్రర్ : శిల్పారామం మాదాపూర్ లో చత్తీస్గర్ద్ గాంధీ శిల్ప బజార్ హ్యాండీక్రాఫ్ట్స్ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం శ్రీమతి ప్రియాంక మరియు శ్రీమతి వేముల రాధికా శిష్య బృందం కూచిపూడి నృత్య అలరించింది. శ్రీమతి ప్రియాంక శిష్య బృందం పుష్పాంజలి, శ్రీ గణపతిని, మూషిక, దేవి నీయతున్నాయి, రామ కోదండ రామ , గంధము పూయరుగా, తులసీదళములతో రామచంద్రయ్య అంశాలను సింధు, శాన్వి, సాక్షి, శ్రీజ, అమేయ,మీను అనన్య మొదలైన వారు ప్రదర్శించారు. శ్రీమతి వేముల రాధికా శిష్య బృందం విగ్నేశ్వర కీర్తన. భామాక లాపం, శరణు సిద్ధి, దశావతర తరంగం, మామవతు శ్రీ సరస్వతి, శివ పంచాక్షరీ, శివ తరంగం, రామాయణ శబ్దం కృతిక, అనైనా, సాన్విక,కాత్యాయని, సహస్ర, అద్వికా మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# వసంతపంచమి పేరుతో ముందస్తు అడ్మిషన్లు సరి కాదు...

**ప్రైవేట్ స్కూల్స్ పై వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ఆఫీస్ బేరర్స్ డిమాండ్.....**





శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : రంగారెడ్డి జిల్లా వివిధ మండలాలో వసంత పంచమి పేరుతో కార్పొరేట్, ప్రవేట్ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆఫర్లతో అడ్మిషన్లు చేస్తున్న పాఠశాలల చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా ఆడిషనల్ డీఈఓ పూర్ణచందర్ రావు కి ఏఐఎస్ఎఫ్ అఖిల భారత విద్యార్థి సమైక్య వినతిపత్రం ఇవ్వడం జరిగింది. వివిధ మండలాలలో ప్రవేట్ కార్పొరేట్ పాఠశాలలో విద్యా వ్యాపారం దిశగా 2025-26 విద్యాసంవత్సరం గడవకముందుకే, వసంత పంచమి పేరుతో 2026-2027 విద్యా సంవత్సరంకి గాను నోఅడ్మిషన్ ఫీ, డిస్కౌంట్ల పేరుతో ముందస్తు అడ్మిషన్లు బహిరంగంగా ఇష్టాను రాజ్యాంగ చేపడుతున్నారు. అడ్మిషన్లు ఫీ, బుక్స్, డ్రెస్, టై, బెల్ట్ పేర్లతో లక్షలకు లక్షలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి విద్య పేరుతో వ్యాపారం చేస్తు ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోగలరని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమలో ఏఐఎస్ఎఫ్ అఖిల భారత విద్యార్థి సమైక్య రంగారెడ్డి జిల్లా ఆఫీస్ బేరర్స్ జిల్లా సహా కార్యదర్శి కె.శివ,జే. ధర్మ తేజ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు పి.వినోద్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ టీ. నితీష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

**పిఎసిఎస్ ఛైర్మెన్ దోడ యాదిరెడ్డి**



సంస్థాన్ నారాయణపూర్ జనవరి 24( వార్త మిర్రర్ ) పాఠశాల బాగుంటనే, గ్రామం బాగుంటుందని, గుజ్జ పిఎసిఎస్ ఛైర్మన్ దోడ యాదిరెడ్డి అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా, నారాయణపురం మండలం, గుజ్జ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్స్, పిఎసిఎస్ ఛైర్మన్ దోడ యాదిరెడ్డి గారి పదవి వచ్చిన నుండి ప్రతి సంవత్సరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కి, ఇవ్వడం జరుగుతుంది.ఈ సంవత్సరం వచ్చిన జీతం మొత్తం, 75 వేల రూపాయలతో స్పోర్ట్స్ యూనిఫార్మ్స్ ఇవ్వడం. జరిగింది.ఈ సందర్భంగా, వారు మాట్లాడుతూ విద్యార్థులు చాలా చక్కగా చదువుకొని, ఉన్నత స్థాయిలో ఉండాలని విద్యార్థులకు సూచించారు.అదేవిధంగా గ్రామ సర్పంచ్ ఎర్ర కవిత మాట్లాడుతూ, ప్రైవేట్ స్కూల్ వెళుతున్న విద్యార్థులతో, మాట్లాడి మన గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హై స్కూల్ కి వచ్చే విధంగా, మన పాఠశాలలో ఎక్కువమంది విద్యార్థులు చదివే విధంగా చేర్పిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనయ్య, పాఠశాల ఉపాధ్యాయులు పెంటయ్య, నవీన్ కుమార్, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రావు, వెంకన్న, మధుసూదన్, శ్రీనయ్య, నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

# నానాజీపూర్‌లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**- విద్యే నిజమైన సంపద : గడ్డం శేఖర్ యాదవ్**






సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 24....నానాజీపూర్ గ్రామంలో పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ యాజమాన్యం నారాయణ మూర్తి , అన్నపూర్ణ, కుమారి మానస, వారి బృందం కిషోర్ , అనురాధ, రామకృష్ణ కలిసి నర్కుడ గ్రామ సర్పంచ్ మరియు శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ ను ఆహ్వానించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ,"విద్య అనేది వ్యాపారం కాదు, అది ఒక గొప్ప సామాజిక సేవ. విద్యతోనే వ్యక్తి జీవితంలో వెలుగు నిండుతుంది. విద్యను మించిన ఆస్తి ఈ లోకంలో మరొకటి లేదు. మంచి విద్య వల్లే మంచి సమాజం, బలమైన దేశం నిర్మాణం సాధ్యమవుతుంది" అని పేర్కొన్నారు.విద్యార్థులు క్రమశిక్షణ, విలువలు, మానవత్వంతో కూడిన విద్యను అభ్యసించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్?లు కోటేష్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, రామ్ గోపాల్, ఉపసర్పంచ్?లు నీరటి మహేష్, శివ, రామకృష్ణ, వివిధ గ్రామాల వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# ఘనంగా డ్రైవర్ చంద్రన్న 21వ వర్ధంతి

**పేదోడి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న డ్రైవర్ చంద్రన్న**

**చంద్రన్న జ్ఞాపకార్థంగా గోల్డ్ మెడల్ ప్రతిభా పురస్కారం**

**అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి 50 వేల నగదు**





దేవరకొండ జనవరి 24 వార్త మిర్రర్:దేవరకొండ పట్టణంలో దివంగత కార్మిక నాయకుడు ప్రజల మనిషి దేవరకొండ మాజీ సర్పంచ్ స్వర్గీయ హనుమంతు చంద్రన్న 21వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని స్థానిక కోర్టు వద్ద వారి కాంతి విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన కుటుంబ సభ్యులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేవరకొండ లో పేదోడి పక్షాన నిలబడి సమన్యాయం కోసం పోరాడిన వ్యక్తి డ్రైవర్ చంద్రన్న, పేదల పక్షపాతిగా సామాన్యుడు గొంతుగా వారు చేసిన సేవలు చిరస్మరణీయులైన వారు తెలిపారు. ప్రతి సంవత్సరం వారి వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు తాటికోల్ గ్రామంలోని స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి ఎండి ఫర్హాన్ కు చంద్రన్న గోల్డ్ మెడల్ ప్రతిభా పురస్కారాన్ని అందజేసి 50 వేల రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఏటా నిర్వహిస్తున్నామని వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులు కోరారు. అనంతరం దేవరకొండ పట్టణంలోని కోదండ రామాలయంలో వారి వర్ధంతి సందర్భంగా వందలాది మందికి అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు హనుమంత్ వెంకటేష్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ రాఘవేంద్ర గౌడ్ మనవడు సాయి చంద్ర గౌడ్, వడిత్య రమేష్ సిరాజ్ ఖాన్ వైఎస్ కరుణాకర్ అంకూరు దేవయ్య మాజీ కౌన్సిలర్ శ్రీను గెలవయ్య చంద్రన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# కొండగట్టు ఆలయ అర్చకులను వేధిస్తున్న ఈఓపైన చర్యలు తీసుకోవాలి

## జిల్లా చాత్తాద శ్రీవైష్ణవ సంఘం అధ్యక్షుడు కూర్మాచలం రఘునందన్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 24 జగిత్యాల జిల్లా మల్యాల మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయం అర్చకులపై అనరాని, వినరాని మాటలతో దూషించి మానసికంగా మాటలతో వేదిస్తున్న ఈఓ శ్రీకాంత్ రావు పైన తగిన చర్యలు తీసు కోవాలనీ, శుక్రవారం రోజున కొండగట్టులో జరిగిన సంఘటనలో ఆలయ అర్చకులకు ఎలాంటి సంబంధం లేకున్నా అకారణంగా దూషించడం చాలా తప్పు కావున ఈఓ ను వెంటనే బదిలీ చేయడమే కాడండా అర్చకులను మానసికంగా వేధింపులకు గురిచేయుచున్నందున ఈఓ పైన శాఖా పరమైన చర్యలు తీసు కోవాలనీ, ఇక ముందు ఇలాంటి సంఘటనలు జరిగితే జగిత్యాల జిల్లా చాత్తాద శ్రీవైష్ణవ సంఘం తరుపున జిల్లాలో గల ప్రతి దేవాలయ ప్రాంగణంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల జిల్లా చాత్తాద శ్రీవైష్ణవ సంఘం అధ్యక్షుడు కూర్మాచలం రఘునందన్, మధుసూదన స్వామి, శ్రీపెరంబుదూర్ మనోహర్, పరాంకుశం శ్రీనివాస్, శ్రీపెరంబుదూర్ వెంకటరమణ, అనుపురం శ్రీధర్, బహిరి రామకృష్ణ, సముద్రాల శ్రవణ్ కుమార్, వాసు, వినోద్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా 168 వ వారం అన్నప్రసాద కార్యక్రమం.....

చందానగర్ వార్త మిర్రర్ : హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదాన ( భోజన) కార్యక్రమం ఏంతో అధ్బుతమైన కార్యక్రమం అని భారతీయ స్టేట్ భ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పల్లం రాజు తెలిపారు . హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అన్న ప్రసాద భోజన కార్యక్రమంలో పాల్గొన్న అధికారి కుటుంబ సభ్యులు వేలాది మందికి భోజనాలను వడ్డించడం జరిగింది. నిర్వహించిన భోజన కార్యక్రమంలో పాల్గొన్న వారికి ఏలాంటి ఇబ్బందులు లేకుండా హోప్ ఫౌండేషన్ సభ్యులు తగిన చర్యలు తీసుకున్నారు . ఈ కార్యక్రమంలో ఘాలి కృష్ణ, ఆపర్ణ, మధుసూధన్ రెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తనకు అవకాశం ఇస్తే గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ గా బరిలో ఉంటా: ఠాగూర్ అరుణ్ సింగ్



వార్త మిర్రర్, మల్కాజిగిరి:

రాబోయే జిహెచ్ఎంసి కార్పొరేషన్ ఎన్నికల్లో కార్పొరేటర్ గా పోటీ చేయాలని కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, కాలనీవాసులు, అభిమానులు కోరుతున్నట్లు ప్రముఖ సంఘ సేవకులు ఠాగూర్ అరుణ్ సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలో ని జయగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ గా తాను చేసిన సేవా కార్యక్రమాలతో గౌతం నగర్ డివిజన్ ప్రజల్లో తనకు మంచి గుర్తింపు వచ్చిందని అన్నారు. గౌతమ్ నగర్ ప్రజలు, అభిమానులు కోరిక మేరకు కార్పొరేటర్ పోటీ చేస్తానని తనను గెలిపిస్తే డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఆలయ చైర్మన్ గా తాను చేసిన సేవా కార్యక్రమాల పట్ల సంతోషంగా ఉన్న గౌతమ్ నగర్ డివిజన్ ప్రజల ఆశీస్సులు తనకు పుష్కలంగా ఉన్నాయన్నారు. స్థానిక యువతతో పాటు అన్ని వర్గాల ప్రజల అండదండలు ఉన్నాయని పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా గౌతమ్ నగర్ డివిజన్ లో సేవా కార్యక్రమాలతో పాటు ఆలయాల అభివృద్ధి, గణపతి నవరాత్రి ఉత్సవాలు, దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు, పేద విద్యార్థులకు చదువు కోసం సహాయం, పేద మహిళల వివాహానికి తమ వంతు సహాయ సహకారాలు అందించానని గుర్తు చేశారు. గౌతమ్ నగర్ డివిజన్ లో రాజకీయాలకు, ప్రాంతాలకు అతీతంగా అందరికీ తలలో నాలుకలా వ్యవహరిస్తూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహించానని పేర్కొన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ లో ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలతో పాటు సంపన్నుల అండదండలు తమకు ఉన్నాయని పేర్కొన్నారు. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో ఏ పార్టీ తమకు టికెట్ ఇచ్చినా గెలిచి తీరుతానని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజులలో ప్రజల సంక్షేమం కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని తెలిపారు .



## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవశీ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 24


జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఉప్పుమడుగు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినులకు, బాలికల హక్కులు, బాలికల సంరక్షణా, బాల్య వివాహాలు మొదలగు విషయాల పై అవగాహన కల్పించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమెన్స్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఐసీపి ఎస్ సురేష్, ఉమెన్స్ ఎంపవర్మెంట్ స్వప్న, స్పెషల్ ఆఫీసర్ శోభారాని, స్టాఫ్ పాల్గొనడం జరిగింది.

## 13వ వార్డు కౌన్సిలర్ బరిలో చెరుకు స్వాతి శివకుమార్ గౌడ్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 24

చౌటుప్పల్ మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ గా పోటీలో ఉన్నారు చెరుకు స్వాతి శివకుమార్ గౌడ్. ఈ సందర్భంగా వారు పత్రికాముఖంగా మాట్లాడుతూ 13వ వార్డు కౌన్సిలర్ గా ఆయన్ని గెలిపించాలని కొన్ని సంవత్సరాలుగా వార్డులో ప్రజలకు అనేక ప్రజా శ్రేయస్కార కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మధ్యలో మమేకమై ఉంటున్న తనని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ మొత్తంలో వెనుకబడిన వార్డులో 13వ వార్డు అని ఆయన చెప్పుకొచ్చారు.గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఇంకా వార్డులో గుంతల రోడ్లు,అస్తవస్తమైన డ్రైనేజీ వ్యవస్థ,వివిధ వీధుల్లో పరిశుభ్రత లోపించిందని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా 13వ వార్డు కౌన్సిలర్ గా వారిని గెలిపించినట్లయితే చౌటుప్పల్ మున్సిపాలిటీ లోనే అత్యంత అభివృద్ధి పథంలో వార్డుని నిలుపుతామని ఆయన పత్రిక ముఖంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వ్యక్తిగత కార్యకర్తలు,ప్రజలు,తదితరులు, పాల్గొన్నారు.



## ఎస్.ఎస్ కన్వెన్షన్ హాల్ లో చింతపల్లి మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారం

### ప్రమాణ స్వీకారానికి హాజరైన జిల్లా అధ్యక్షులు పసుపులేటి కృష్ణ

మాల్ వార్త మిర్రర్ ప్రతినిధి

గోడుకొండ్ల మాల్ పట్టణంలోని ఎస్. ఎస్ కన్వెన్షన్ హాల్లో చింతపల్లి మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి హాజరైన పసుపులేటి కృష్ణ, నూతన మండల అధ్యక్షులుగా రాఘవేంద్ర చారి, ప్రధాన కార్యదర్శులకు మరియు కార్యవర్గ సభ్యులు ఎన్నికైన వారికి సన్మాన కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు పసుపులేటి, మాజీ అధ్యక్షుడు నారాయణ, మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు గ్రామ సర్పంచ్ కాశగోని వెంకటయ్య వారిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఫోటో, స్టూడియో నాయకులు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**రాయికల్ పట్టణంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు**

**పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు**

**పాల్గొన్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 24

జగిత్యాల జిల్లాలోని రాయికల్ మున్సిపల్ పరిధిలోని మహిళా స్వశక్తి సంఘాల సభ్యులకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాల పంపిణి కార్యక్రమం నిర్వహించి 42 మహిళా సంఘాలకు 11,29,571 రూపాయల జంబో చెక్కు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్దులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి చెక్కు అందజేశారు. అలాగే సెంట్రల్ లైటింగ్ సిస్టం డ్రైనేజీ వ్యవస్థ రీలింగ్ వాల్ పార్క్, ఓపెన్ జిమ్ వంటి 7.20 కోట్ల కోట్ల అంచనా తో ఐదు రకాల పనులకు శంకుస్థాపన చేశారు.

**ఈ సందర్బంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ**

జగిత్యాల నియోజకవర్గ రాయికల్ మున్సిపల్ పరిధిలో మా మహిళా సోదరీమణులు, మా చెల్లెల్లు, మా అక్కలు, మా తల్లులు సుమారు 11,29,571 రూపాయల వడ్డీ రాయితీ మా మహిళా సంఘ సోదరీ మణులకు మేలు జరిగే కార్యక్రమం రాయికల్ మున్సిపల్ కు సంబంధించిన సుమారు 7 కోట్ల 20 లక్షల విలువగల పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. మహిళా సోదరీమణుల ఆశీర్వాదంతో రాష్ట్రంలో ప్రజాపాలన అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మన తెలంగాణ రాష్ట్ర మహిళా సోదరిమణులను ఇందిరా మహిళా శక్తి ద్వారా తెలంగాణ ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే లక్ష్యంలో భాగంగా మహిళలను ఆర్థికంగా, వ్యాపార పరంగా మరియు అన్నిరకాలుగా ముందంజలో ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన ఈరోజు అమలు చేస్తున్న సందర్భంగా మొదటి సంతకం తెలంగాణ రాష్ట్రంలో అమలుచేస్తున్న పథకం ఉచిత బస్సు మహిళలు రాష్ట్రంలో ఎక్కడికి ప్రయాణించిన ఉచితంగా ప్రయాణ సౌకర్యం ఏర్పాటు చేయడం ఎంతో ఉపయోగకరంగా ఉంది. తెలంగాణ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను విద్య,వైద్యం మరియు మహిళాభివృద్ధికి ఇస్తుంది. మహిళలను ఆర్థికంగా అభివృద్ధిచేయాలనే ఉద్దేశ్యంతో అన్నిరకాల పథకాలను మహిళల పేరుమీదనే అమలు చేస్తుంది. ఇందులో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు ,సన్న బియ్యం, మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం , 200 యూనిట్ల ఉచిత కరెంట్, సోలార్ పవర్ ప్లాంట్ లు, పెట్రోల్ బంక్, మహిళలకు వడ్డీ లేని ఋణాలు, అద్దెకు బస్సులు, ఉచిత స్కూల్ యూనిఫామ్స్ అందిస్తుంది. మహిళలకు కు నైపుణ్య శిక్షణ, సమావేశ నిర్వహణ కోసం, 5 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం చేపట్టి త్వరలో ప్రారంభం కాబోతున్నదని అన్నారు.



**జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ**

రాయికల్ పట్టణ మహిళా సంఘాలకు 11,29,571 రూపాయల వడ్డీలేని రుణాలు పంపిణీ అదేవిధంగా రాయికల్ మున్సిపల్ కు 15 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదములు తెలియజేస్తూ ఈరోజు 7.20 లక్షల రూపాయల పలు అభివృద్ధి పనుల కొరకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే గా గెలిచిన నుండి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో గత ప్రభుత్వం లోని సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ ప్రజా ప్రభుత్వంలో నూతన పథకాలు ప్రజలకు మరింత చేరువ చేయడంలో భాగస్వాముడిని అవుతానని పేర్కొన్నారు.

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ**

రాయికల్ పట్టణ మహిళా సంఘాలకు 11,29,571 రూపాయల వడ్డీలేని రుణాలు పంపిణీ అదేవిధంగా రాయికల్ మున్సిపల్ కు 15 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు కూడా జిల్లాలో అనేక కార్యక్రమాలు చేస్తున్నారని అందువలన రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇదే ఉత్సాహంతో మహిళా సంఘాలు మరిన్ని కార్యక్రమాలు చేపట్టి వృద్ధి చెందాలని కోరారు. మున్సిపల్ అభివృద్ధి కి నిధులు మంజూరు చేసినందుకు వివిధ స్థాయి ప్రజా ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు. వడ్డీ లేని రుణాలు అందించినందుకు మహిళలు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ లకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళాభివృద్ధి కి తోడ్పడుతున్న రాష్ట్ర ముఖ్య మంత్రి కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, ఆర్డీవో మధు సూదన్, మెప్మా ఏవో శ్రీనివాస్ గౌడ్, ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్, ఎంపిడివో, మహిళా సంఘం సభ్యులు, వివిధ స్థాయి ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పడమటి తండా చెరుకుపల్లి గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించండి

**దేవరకొండ డిపో మేనేజర్ కు వినతిపత్రం అందజేసిన సర్పంచులు**

డిండి (గుండ్లపల్లి) జనవరి 24 వార్త మిర్రర్::

డిండి (గుండ్లపల్లి) మండలం పడమటి తండా చెరుకుపల్లి గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని దేవరకొండ బస్ డిపో మేనేజర్ కు వినతి పత్రాన్ని అందజేసిన చెరుకుపల్లి సర్పంచ్ మీసాల రామచంద్రయ్య, మూనావత్ దివ్య శంకర్ నాయక్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరుకుపల్లి పడమటి తండా గ్రామ ప్రజలు నిత్యం హైదరాబాద్ వెళుతుంటారని దేవరకొండ డిపో బస్సు మార్గమధ్యంలో పరిమళ తండా కు స్టాఫ్ ఉన్నా కూడా పరమార్థం నుండి బస్టాప్ సుమారు 1.5 కిలోమీటర్లు దూరం నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తుందని వారు తెలిపారు. ఆలస్యం అవుతుండడంతో బస్సు వెళ్ళిపోతున్నా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డిపో మేనేజర్ కు తెలిపారు. ప్రజల సౌకర్యార్థం ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఆర్టీసీ సేవలను మరింత విస్తృతం చేయాలని చెరుకుపల్లి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో చాలావరకు తండాలు ఉండడంతో నిత్యం ఆర్టీసీ సేవల కోసం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇది దృష్టిలో ఉంచుకొని బస్సు సేవలు పెంచాలని వారి డిపో మేనేజర్ కోరారు. వారితోపాటు ఆయా గ్రామాలకు చెందిన సర్పంచ్ లు ఉన్నారు.



# కష్టపడ్డ కార్యకర్తలకు అండగా ఉంటా

**గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది**

**క్రింది స్థాయి నుంచి వచ్చా...కార్యకర్తల కష్టం తెలుసు...**

**జగిత్యాల పరిణామాలను అధిష్టానవర్గం పరిశీలిస్తుంది**

**ఓటమిపాలైన తనకు మద్దతుగా జీవన్ రెడ్డి నిలిచారు**

**జీవన్ రెడ్డి సూచించిన హామీలను అమలు చేస్తా**

**రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 24

కిందిస్థాయి కార్యకర్త నుండి వచ్చా తనకు కార్యకర్తల కష్టం విలువ తెలుసని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం కమిషన్ల కోసం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇవ్వలేని పరిస్థితి నుండి ప్రజాపాలనలు ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందుతున్నాయన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే కలిసే పరిస్థితి లేకుండే అని ప్రజా పాలల్లో కార్యకర్త కూడా ముఖ్యమంత్రిని కలిసే వెసులుబాటు కల్పించిందన్నారు. మహాలక్ష్మి పథకం అందించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తుందని తెలిపారు. జీవన్ రెడ్డి సూచించిన మాదికుంట అభివృద్ధి, జగన్నాథ్ పూర్ వంతెనకు శంకుస్థాపన, ప్రభుత్వ ఆసుపత్రి స్థలం అన్యక్రాంతం కాకుండా ఏర్పాటు, ఫైర్ స్టేషన్ మంజూరు వంటి హామీలను అమలు చేద్దాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం జగిత్యాల పరిణామాలను గ్రహిస్తుందని, సీనియర్ కార్యకర్తలకు వెన్నంటి ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు మున్సిపల్ ఎన్నికల్లో సీట్లు ఇచ్చేందుకు పార్టీ అధిష్టాన వర్గం ఖచ్చితమైన వైఖరీతో ఉందన్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి చొరవతోనే తాను మంత్రి అయ్యాయని కష్టపడ్డ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని అందుకు తానే నిదర్శనమన్నారు.చివరిదాక మంత్రి వర్గంలో తన పేరు లేదని చివరి నిమిషంలో తాను పడ్డ కష్టాన్ని గ్రహించి పార్టీ పెద్దలు తనకు మంత్రి పదవి కట్టబెట్టారని తెలిపారు. కార్యకర్తలు అధైర్యపడవద్దని మనకు మంచి రోజులు వస్తాయని చెప్పారు. పార్టీ కార్యకర్తలు కలిసి కట్టుగా



పని చేసి మున్సిపల్ ఫీఠంపై కాంగ్రెస్ జెండాను ఎగురవేసేదాక పని చేయాలన్నారు. రాయికల్ మాదిగ కుంట అభివృద్ధికి కృషి చేస్తనని హామి ఇచ్చారు. జీవన్ రెడ్డి విజ్ఞప్తితో జగన్నాథ్ పూర్ బోర్నపల్లి బ్రిడ్జి మంజూరుకు తను మొదటి సంతకం చేసానన్నారు. కార్యకర్తల శ్రమ ఫలితంతోనే ప్రభుత్వం ఏర్పడింది.... యూనివర్సల్ అభివృద్ధి ..వ్యక్తిగత అభివృద్ధి కాదు... మాజీ మంత్రి జీవన్ రెడ్డి జెండా మోసిన కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రభుత్వం అండగా నిలవాలని కార్యకర్తల శ్రమ ఫలితంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. కొంతమంది అభివృద్ధి కోసం ప్రభుత్వంతో పనిచేస్తున్నానని అనడం విడ్డూరంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం అన్ని నియోజకవర్గ, మున్సిపాలిటీల అభివృద్ధికి యూనివర్సల్ గా పథకాలను నిధులు కేటాయిస్తుందన్నారు. అభివృద్ధి అంటే నిరుపయోగంగా ఉన్న రాయికల్, జగిత్యాల్, బీర్పూర్ ఫిల్టర్ బెడ్ కు ఒక్కొక్క దానికి ఐదు కోట్లు చొప్పున 15 కోట్లు నిధులు, సిసి రోడ్లకు 10 కోట్లు, జగన్నాథ్ పూర్ బ్రిడ్జికి 17 కోట్లు, ధర్మపురి గోదావరి పరివాహ ప్రాంతానికి శుద్ధికి 25 కోట్లు, మాదిగ కుంట శుద్ధికి 6 కోట్లు, గతం లో బోర్నపల్లి బ్రిడ్జికి 70 కోట్లు నిధులు తీసుకురావడం అభివృద్ధి అంటారన్నారు. విద్య ప్రాధాన్యమిస్తూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ లు రాష్ట్రవ్యాప్తంగా 100 అనుమతి ఇచ్చారని మనకు కూడా వచ్చిందన్నారు. ఏ సి డి నిధులతో తాను రాయికల్ పట్టణంలో నీటి కొరత ఉన్న సుమారు 6 వార్డులకు నీరు అందించేందుకు కృషి చేశానన్నారు. మాయకుంట శుద్ధి చేసేందుకు అంచనా విలువలు చేపట్టానని తెలిపారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షులు గాజెంగి నందయ్య, పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, మాజీ జెడ్పటిసి గోపి మాధవి రాజరెడ్డి, మాజీ కౌన్సిలర్ మ్యా కల అనురాధ, మహిళ అధ్యక్షురాలు మమత,గుర్రం మహేందర్ గౌడ్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మాలవత్ ప్రసాద్, ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, పట్టణ అధ్యక్షులు నాగరాజు, నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి, బాపురపు నర్సయ్య, కడకుంట్ల నరేష్, షాకీర్, మున్ను, రాకేష్, కొత్తపెల్లి గోపాల్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అందె రాజగంగు 11వ వర్ధంతి సందర్భంగా పేదలకు అన్నదానం, దుప్పట్లు పంపిణీ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 24

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందినకీ"శే " అందె రాజగంగు 11వ వర్ధంతి సందర్భంగా నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేసి, అన్నదానం కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమాల్లో కీ"శే " అందె రాజగంగు భర్త అందే భూమయ్య, తనయుడు అందె రంజిత్?తో పాటు కుటుంబ సభ్యులు పాల్గొని, పేదల ఆకలి తీర్చడం, అవసరమైన వారికి దుప్పట్లు అందించడం ద్వారా మానవతా విలువలను చాటారు.



